SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 92

విజయవాడ, శుక్రవారం 1-7-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

"ఆంధ్ర సచిత్ర వార పత్రిక"
ప్రతి వారము క్రొత్త శీర్షికలతో,
వ్యంగ్య చిత్రములతో వెలువడుచున్నది.
ప్రతి వారము తప్పక చదవండి

నైవేలీ విద్యుత్‌లో వాటాకోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన: ఢిల్లీ స్పష్టమైన జవాబు ఇవ్వలేదనికూడా వెల్లడి

సంజీవయ్య మంతనాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30 : భారత ప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఢిల్లీ నుంచి తిరువనంతపురం వెడుతూ బేగంపేట విమానాశ్రయంలో కొంత సేపు ఆగివున్నారు. మిత్రులు వారికి హృదయపూర్వకమైన స్వాగతమిచ్చి అర్థరాత్రి పూలదండలు, పూలమాలలు సమర్పించారు. వారివిమానం 12.20కి బేగంపేటలోదిగింది. రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ మోకాల లక్ష్మీచంద్రారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ వి.పి.నంజప్పారెడ్డి, శ్రీ పి.జనార్దన్‌రెడ్డి, శ్రీ పన్నాల సేనేమంతరావు, శ్రీ కె. రాజమల్లు, శ్రీ కె.వి. రంగారెడ్డి, శ్రీ వరదిపోవారెడ్డి ప్రభృతులు పలువురు వారికి స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో టిఫిన్ అయిన తరువాత శ్రీ సంజీవయ్య రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ లక్ష్మీచంద్రారెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ నంజప్పారెడ్డి గారలతో భవనానికి నిమిషాలు ఆంతరంగిక సంభాషణలు జరిపారు. [illegible] ప్రతినిధులు శ్రీ సంజీవయ్యను [illegible] రేపు 7వ తేదీన హైదరాబాద్ [illegible] వరకు ఇక్కడ వుండి [illegible] 8వ తేదీన [illegible] 9వ [illegible] హైదరాబాద్ [illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] ప్రధానమంత్రి శ్రీ కామరాజ్ [illegible] 9, 10 తేదీలలో [illegible] ఆయన పాల్గొనడం [illegible] ఉదయం [illegible] తున్నట్లు శ్రీ కామరాజనాడార్‌కు [illegible] రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఏమని సమాధానం ఇచ్చింది ? కేంద్రంలోని [illegible] అంశాలు [illegible] కర్మాగారం విద్యుచ్ఛక్తి కూడా మనకు [illegible] రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఏమని సమాధానం ఇచ్చింది ? కేంద్రంలోని [illegible]

కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి ఇక పది రోజుల్లో ప్రారంభం

ఆ తర్వాత రాష్ట్రంలో సమృద్ధి పరిస్థితి మెరుగుకాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 30 :

మద్రాసు రాష్ట్రంలోని నైవేలీ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను గట్టిగా కోరుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

విద్యుచ్ఛక్తిలో వాటాను మన హక్కుగా మనం కోరుతున్నాం అని ఆయన తెలియజేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కేంద్రానికి వ్రాసిందని చెప్పారు.

పెక్కు అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ఇంతవరకు కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి [illegible] చాలా అంటే [illegible] కేంద్రం [illegible] అయితే [illegible] ఆయన [illegible] కర్మాగారం విద్యుచ్ఛక్తి కూడా మనకు [illegible] రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఏమని సమాధానం ఇచ్చింది ? కేంద్రంలోని అంశాలు అంతర్రాష్ట్రానికి సంబంధించినవి కనుక ఆ విషయంలో ఏమైనా రాయబారం జరిపారా ?

ముఖ్యమంత్రి : వారు కేంద్రప్రభుత్వానికి ఈ వ్యవహారాన్ని గురించి తెలియజేసి ఉంటారని నేను భావిస్తున్నాను.

తరువాతి ప్రాజెక్టునుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తిని సమకూర్చేయడంకోసం మైసూరు ప్రభుత్వం కురుగుర్కున్ తాల్కాట్ ఒప్పందం జూలై 1తో ముగుస్తుందని ఆయన అన్నారు. ఈ [illegible] రాష్ట్రానికి మైసూరువల్ల [illegible] విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

శ్రీ వీరబాబు : విద్యుచ్ఛక్తి సమకూర్చడం ముఖ్యమే. కర్మాగారాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయకపోతే [illegible] రాష్ట్రానికి [illegible] ఎక్కువ [illegible] ఇవ్వడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది ?

ముఖ్యమంత్రి : ఈ సందర్భంలో ప్రభుత్వం వీలయినన్ని కృషిచేస్తుంది. గత ఏడాది వర్షాలు పడకపోవడంవల్లనూ, ఈ ఏడాది ఇంతవరకు వర్షాలు పడకపోవడంవల్లనూ పరిస్థితి క్లిష్టమైనది. మాచ్‌ఖండ్ నీటి పథకంలో ఇంతవరకు తగినంత నీరుగల ఏమీ సంభవించలేదు.

"60 మెగావాట్ల ఉత్పాదక శక్తిగల కొత్తగూడెం థర్మల్ కేంద్రం మొదటి దశ జూలై ఆరవతేదీన లేదా అయిదారోజులాగాక వాణిజ్యపరంగా ప్రారంభిస్తుంది. దీనివల్ల రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మెరుగుపడగలదని నేను ఆశిస్తున్నాను.

సదాలక్ష్మి పై హక్కుల తీర్మానం

సభాపతి త్రోసివేత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30 : సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మిపై శ్రీ టి.కె.ఎల్. శర్మ ప్రతిపాదించిన సభా హక్కుల తీర్మానానికి అనుమతి ఇవ్వడానికి సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నేడు నిరాకరించారు.

షెడ్యూలు జాతుల, హరిజన విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులపై ఆ కళాశాలకు చెందిన శాసనసభ్యులు మాత్రమే సంతకాలు చేయాలన్న ఉత్తరువు, దానిపై మంత్రి ఇచ్చిన వివరణ సభా హక్కులకు ఏలా భంగకరమో చర్చలో పాల్గొన్న సభ్యులెవరూ స్పష్టం చేయలేకపోయారని సభాపతి అన్నారు.

సభలోని సభ్యులమధ్య వివక్ష చూపాలన్న ఉద్దేశంతో జి.ఒ. ను జారీచేయలేదని సాంఘిక సంక్షేమశాఖామంత్రి తన వివరణలో పేర్కొన్నారు. జి.ఒ. ను సవరించడమూ లేదా రద్దు చేయడమూ అన్న విషయం పరిశీలనలో ఉన్నదనికూడా సభకు తెలియజేశారు.

[illegible] సదాలక్ష్మి సాంఘిక సంక్షేమశాఖామంత్రిగా తరువాత, సంబంధిత ప్రభుత్వాన్ని సమర్థించి తీర్మానాన్ని సవరించడం [illegible] సభాపతి ప్రకటించారు.



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జూన్ 26 న విశాఖపట్నంలో పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం చేసినప్పుడు తీసిన ఫోటో ఇది. పరవళ్లు నిలబడిన బాలను అమె పలుకరిస్తూ వుండడాన్నికూడా మొదటి చిత్రంలో చూడవచ్చు

శ్రీ కోకా సుబ్బారావు

భారత ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 30 : న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేడు భారత ప్రధాన న్యాయమూర్తిగా పదవీస్వీకారం చేశారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆయనచేత పదవీ స్వీకారం చేయించారు.

రాష్ట్రపతి భవన్‌లోని అశోకహాల్‌లో జరిగిన ఈ పదవీస్వీకారోత్సవంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్, ప్రధాన న్యాయమూర్తులు [illegible] ముఖ్యమంత్రులు, న్యాయమంత్రి శ్రీ టి. [illegible] పాల్గొన్నారు.

[illegible] ప్రభుత్వ అధికారులు, మంత్రి శ్రీ జె. ఎల్. షాహ్, న్యాయశాఖ మంత్రి శ్రీ [illegible] ముఖ్యులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

తుంగభద్ర ఎగువకాల్వ 2వ దశకు రు 6 కోట్ల ఖర్చుతో పథకం తయారీ

గవర్నర్ ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ చెన్నారెడ్డి ప్రకటన : అభినందన తీర్మానానికి శాసనమండలి ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 30 :

తుంగభద్ర ఎగువకాల్వలపై రెండవ దశ నిర్మాణంకోసం రు 6 కోట్ల 30 లక్షల రూపాయలతో అంచనాతో ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేసిందని ఆర్థికమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి నేడు రాత్రి శాసనమండలిలో చెప్పారు. ఈ పథకం త్వరలో కేంద్ర [illegible] ప్రణాళికలో కూడా ఉన్నదని కూడా ఆర్థికమంత్రి అన్నారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై మూడు రోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి తరువాత సమాధానమిస్తూ, రాష్ట్ర నాలుగవ ప్రణాళిక ముసాయిదాలో తుంగభద్ర ఎగువకాలువ రెండవ దశ నిమిత్తం 7 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగిందని డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటించారు.

గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణం విషయమై కూడా 96 లక్షల రూపాయలు ఖర్చుతో పథకాన్ని రూపొందించామనీ, దీనిని నాలుగో ప్రణాళికలో చేర్చటం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

ఆర్థికమంత్రి సమాధానం తరువాత అభినందన తీర్మానాన్ని శాసనమండలి హెచ్చు మెజారిటీతో ఆమోదించింది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలన్నీ వీగిపోయాయి. 9 సవరణలపై వోటింగ్ జరగాలని ప్రతిపక్షాలవారు కోరారు. అవి కూడా వీగిపోయాయి.

దాదాపు గంటంబావుసేపు చేసిన సుదీర్ఘ ప్రసంగంలో ఆర్థికమంత్రి అధికసమయాన్ని రూపాయివిలువ తగ్గింపు నిర్ణయాన్ని సమర్థించటానికి వినియోగించారు. రూపాయివిలువ తగ్గింపువల్ల, వాటి పరిణామాలు దేశానికి జీవన్మరణ సమస్య అంటేనీ, ప్రజలు ప్రభుత్వానికి పూర్తిసహకారం అందించజేసి, ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసేట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రూపాయివిలువ తగ్గింపువల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థపై పడిన ప్రభావంకాని, అత్యల్పకాలిక పరిణామాలుగానీ ఆర్థికమంత్రి తన ప్రసంగంలో వివరించలేదు.

ధరల పెరుగుదల నిరోధానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరిస్తూ, ఇప్పుడున్న వాటికన్నా అదనంగా ఎవరికి కేంద్ర సహాయ నిమిత్తమైన సంస్థలను, వాటికి 52 అనుబంధ శాఖలను నెలకొల్పనున్నట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. ఈ చర్యలద్వారా ప్రజలకు నిత్యావసర వస్తువులను చౌకధరలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

హైదరాబాద్, విజయవాడ నగరాలలో డిపార్ట్‌మెంటల్ స్టోర్సులను కూడా నెలకొల్పనున్నట్లు మంత్రి ప్రకటించారు.

ధరలను పెంచే వర్తకులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొంటుందని వివరిస్తూ [illegible] అవసరమైతే ఇందుకు తగిన ప్రణాళికలను రూపొందించటానికి ఆవశ్యకతను గురించి [illegible] పెక్కిపర్యాయాలు నొక్కివక్కాణించారు. నిత్యావసర వస్తువుల [illegible] పంపిణీ విధానంలో ప్రభుత్వం ముఖ్యమైన పాత్రను నిర్వహించాలని ఆర్థికమంత్రి అన్నారు. ప్రభుత్వం సహకార దుకాణాలు కావలసిన వస్తువులను చౌకధరకు కొంటుందని ఆయన అన్నారు.

నిమయదారులు ధరల పెరుగుదల నిరోధానికి ఒక సమిష్టి ఉద్యమం ప్రారంభించాలని డాక్టర్ చెన్నారెడ్డి సూచించారు. అవసరమైన వస్తువులు మీద విగతిరహితవిధానాలు తప్పనీ, స్వదేశీ వస్తువుల వాడకం ఉద్యమాన్ని విస్తృతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం ఇదారు నెలలు చాలా గడ్డురోజులనీ, ధరలు పెరగడాన్ని నిరోధించడంలో ప్రజలు ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేయాలనీ ఆర్థికమంత్రి కోరారు.

రూపాయివిలువ తగ్గింపుద్వారా దేశానికి విదేశీ ఆర్థిక సహాయం ఎక్కువగా లభించే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. కనీసంనిన్ని ముడిసరుకుల్ల ఎగుమతి చేసుకొనటంద్వారా పారిశ్రామిక ఉత్పత్తిని పెంపు చేసుకొనవచ్చునని ఆయన అన్నారు. ఆర్థిక పునర్వ్యవస్థీకరణ నిమిత్తానికి పునాది నిర్మాణం, "రూపాయివిలువ తగ్గింపు నిర్ణయం" అని ఆర్థికమంత్రి అభివర్ణించారు.

విశాఖపట్నంలో 5 నుండి ఉక్కుకర్మాగారం నెలకొల్పాలన్న సమస్యపై మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తన ఆంధ్రదేశ పర్యటనలో ఉక్కుకర్మాగారం విశాఖలో పెట్టబోమని ఎక్కడా అనలేదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి చెప్పిన మాటలను ఎవరూ కూడా అర్థం చేసుకోనేందుకు అవ్కాశమివ్వలేదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

విశాఖలో ఉక్కుకర్మాగారం స్థాపనవిషయమున్న రాష్ట్రప్రజలందరికీ సమాధానమిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

(మిగతా 2 వ పేజీలో)

టి. యస్. యల్. సి., బి. కాం., బి ఇడి., పరీక్షా ఫలితాలు

(4, 5, 6 పేజీలలో)

కనోయ్ పైబాంబులదాడియుద్ధ విస్తరణకు దారితీసే ప్రమాదం

ప్రధాని ఇందిరాగాంధి హెచ్చరిక : అమెరికా నిర్ణయం పట్ల ఆందోళన

(త్రివేండ్రం, జూన్ 30 :

హనోయ్, హైఫాంగ్‌లపై అమెరికా బాంబులు వేయడం మనం అత్యంత విచారాన్ని కలుగజేసిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిధంగా వ్యాఖ్యానించారు. అమెరికా బాంబులు వేయడంవల్ల వియత్నాంలో యుద్ధం వ్యాపిస్తుందని మీరు భావిస్తున్నారా ? అని ప్రశ్నించగా, అది తప్పకుండా యుద్ధవ్యాప్తికే దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఈ చర్యలు ఆగ్నేయాసియా ప్రమాదకరమని ఆమె అన్నారు. బాంబుల ప్రయోగాన్ని మనం ఆక్షేపించవలసి వస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

ఇండో-చైనా కమిషన్ అధ్యక్షురాలుగా, హనోయ్‌పై బాంబుల ప్రయోగాన్ని ఇదివరకే భారత్ ఏమైనా ఖండించి తీసుకుంటుందా ? అని ఒక విలేకరి ప్రధానమంత్రిని ప్రశ్నించారు. జెనీవా సమావేశ జరగాలనే బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ సూచనను గురించి కూడా ఆ విలేకరి పేర్కొన్నారు.

శ్రీ విల్సన్ ప్రతిపాదన చాలా ఆలస్యంగా వచ్చింది, జెనీవాసభ జరగాలని మనం కొన్ని నెలలుగా సూచిస్తున్నామని, అన్నారు శ్రీ విల్సన్ అమెరికాను సమర్థించారని శ్రీమతి ఇందిర బదులు చెప్పారు.

హనోయ్‌పై అమెరికా బాంబుల ప్రయోగంపట్ల విచారం వ్యక్తపరుస్తూ, ప్రధాన మంత్రి ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు :

"హనోయ్, హైఫాంగ్‌లలోని నూనె గిడ్డంగులపై బాంబులు ప్రయోగించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం తీవ్రాందోళన కలిగిస్తున్నది. వియత్నాం సమస్య అంతర్జాతీయ సంప్రదింపుల ద్వారా మాత్రమే పరిష్కారం కావాలని భారత్ ప్రభుత్వం భావిస్తున్నది. చొరవతీసుకుని చర్చలు జరగాలని అనేకసార్లు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు నానుతెలుసు.

హనోయ్ ప్రభుత్వ చతురోన్నత ప్రతిపాదనలు చేసింది. అందుచేత బాంబుల ప్రయోగాన్ని విరమించేయడంవల్ల పరిస్థితులు మరింత క్లిష్టం కాగలవు. పోరాటం వ్యాప్తికి భయ దారితీస్తాయి. ఈ పోరాటంలో ప్రత్యక్ష సంబంధం వున్నవారు, శాంతిప్రయోజనాలదృష్ట్యా, పోరుమానాలని కోరుతున్నాడు. బాంబుల ప్రయోగాన్ని విరమించేయాలనే నిర్ణయాన్ని అమెరికా వారు చింతనలని భావిస్తున్నాము."

పెకింగ్ మౌనం

పెకింగ్, జూన్ 30: హనోయ్, హైఫాంగ్ మీద ప్రాంతాలపై అమెరికా విమానాల దాడుల విషయమై పెకింగ్ అధికారవర్గాలవారు నేడు పూర్తిగా మౌనాన్నిపాటించారు.

ఈ విషయమై వ్యాఖ్యానించబడిందేగా అధికార ప్రతినిధి బదరిని కోరగా ఆయన మందుమాటు చేసి తాని విషయాన్ని తన ప్రభుత్వ శాఖకు తెలియచేయవలెనని అన్నారు.

నాగిరెడ్డి వాయిదా తీర్మానం

సభాపతిచే అనుమతి నిరాకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30 : వరంగల్ జిల్లాలోని మహేశ్వరం తదితర గ్రామాలలోను, ఇతర జిల్లాలోను పోలీసుల అమానుష కృత్యాలను గురించి చర్చించవలసి శ్రీ టి. నాగిరెడ్డి ప్రభృతులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అనుమతి నిరాకరించారు.

సభ్యులు చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవిగా ఉన్నాయని, పోలీసులు ఏలా ఎవరిని హింసించారన్నది స్పష్టం కాలేదని సభాపతి అన్నారు. ఆరోపణలు పూర్తిగా నూతనంగా ఉన్నాయన్నారు.

మహేశ్వరం సంఘటనల గురించి తప్ప ఇతరమైన వాటిని సభ వారి దృష్టికి తీసుకొని రాలేదని, మహేశ్వరం సంఘటనలపై గత సమావేశంలోనే చర్చ జరిగిందని ఆయన అన్నారు.

తీర్మానాన్ని చర్చకు తీసుకొనడానికి ఎవ్వరైనా, తగినంత సమాధానాన్ని సభ్యులు అందజేయలేక పోయినందువల్ల లాను తీర్మానానికి అనుమతిని నిరాకరిస్తున్నానని ఆయన ప్రకటించారు.

న్యూయార్క్ స్టాక్ మార్కెట్

న్యూయార్క్, జూన్ 30 :	
ప్రారంభ ధర	22.25
ముగింపు ధర	22 25

విదేశీ జోక్యం నివారణే వియత్నాంసమస్యకుపరిష్కారం

ఫ్రాన్స్, రష్యాల సంయుక్త ప్రకటన : రోటీసీ పరిశోధనలో సహకారానికి ఒప్పందం

మాస్కో, జూన్ 30: విదేశీ జోక్యం తొలగితేనే వియత్నాంయుద్ధం పరిష్కారం సాధ్యమవగలదని ఫ్రాన్స్, రష్యాలు నేటి రాత్రి ప్రకటించాయి

అభ్యర్థుడు డీగాలే పారిస్‌లో సమావేశమై ముగిసిన సందర్భంగా విడుదలైన సంయుక్త ప్రకటన పై విధంగా పేర్కొన్నది.

వియత్నాం సమస్యకు 1954 జెనీవా ఒప్పందాల ప్రాతిపదికపై మాత్రమే ఎట్టి పరిష్కారమైనా సాధ్యమవగలదని, వియత్నాం ప్రజల సమస్యల నిమిత్తి శాంతి సమస్యలుగా పరిణమించిన ఉభయ దేశాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి.

వియత్నాం యుద్ధం ఉధృతమవుతున్నందుకు ఖేదిస్తూనే ప్రాంత పరిస్థితి తీవ్రతరమౌతూ కలిగిస్తున్నప్పటికి అభ్యర్థులు డీగాల్ సోవియట్ రాయబారులు అభిప్రాయపడుతున్నారు.

యూఎస్, ఉత్తర అంతర్జాతీయ సమస్యలపై ఎడముగా సమస్యల సమాలోచనలు జరపాలని వారు అంగీకరించారు. యూఎస్ సమస్యలను మెరుగ్గా యూఎస్ జేజ ఏరీతిలో చర్చించాలని వారు అంగీకరించారు.

అంతర్జాతీయ పరిశీలనలో ఏవి సమస్యలు అనుకూల జరిపేందుకు సమాలోచనకై సభలను కలాలు సేయాలని వారు సంకల్పాలు చేశారు. దానిని పునర్నిర్మించుకొని ప్రాంతి ప్రక్రియా ప్రయోగాన్నిచేస్తే ఉద్యోగిస్తుంది.

ఫ్రెంచ్, ఎలిసీపేలం మధ్య అవగాహనలు పెంపొందే సంబంధం నెలకొల్పుకోవాలని ఉభయులు వేరుగా రాయబారులు నిర్ణయించారు. అభ్యర్థులు సమస్యలపై రాయబారుల అభిప్రాయాలు తీసుకుని యత్నాలు చేస్తున్నారు.

పాక్ చైనాల మైత్రి అవిచ్ఛిన్నమైనదట

రావల్పిండిసభలో అయూబ్‌ఖాన్ చౌ ఎన్ లైల ప్రసంగాలు

న్యూఢిల్లీ, జూన్ 30: చైనా, పాకిస్తాన్‌ల మధ్య మైత్రి తాత్కాలికమైనది కాదని, అది దీర్ఘకాలం స్థిరమైనదని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ గతరాత్రి రావల్పిండిలో ప్రకటించారు.

చైనాప్రధాని చౌ ఎన్‌లై, గౌరవార్థం చేసిన విందులో అధ్యక్షుడు అయూబ్ ప్రసంగిస్తూ, చైనా, పాకిస్తాన్‌ల మధ్య చరిత్రాత్మకమైన సంబంధాలు స్థిరమైనవని అన్నారు. జాతీయ ప్రయోజనాలు అనుగుణంగానే ఆ రెండు దేశాల మధ్య మైత్రీసంబంధాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.

తమ తమ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి పరుచుకోవడంలో చైనా, పాకిస్తాన్‌లు సమస్థాయిలో వున్నాయని, అనతికాలంలోనే చెప్పుకోదగిన పురోగతిని సాధించిన చైనా అనుభవం నుంచి పాకిస్తాన్ నేర్చుకోవలసి వుందని అయూబ్ అన్నారు.

రెండు దేశాల మధ్య వాణిజ్య ఆర్థిక సహకారం హర్షదాయకమన్నారు.

ప్రధాని చౌఎన్‌లై మాట్లాడుతూ, పాకిస్తాన్ మైత్రి ప్రసంగపాలకుల సమస్యలు పెంచుతాయని అన్నారు. అందుచేత ఈ మైత్రి అవిచ్ఛిన్నమని అయూబ్ చెప్పారన్నారు. ఎన్నికల్లో కలుగుతూ ఈ మైత్రి తప్పకుండగలదని ఇరువురు అయినట్లు చెప్పారు.

చైనా సరిహద్దులకు రష్యా సైన్యాలతరలింపు

టోక్యో, జూన్ 30 : చైనాతో ఉన్నదు ఉన్న సరిహద్దు ప్రాంతంలోకి తూర్పు బర్మా మరియు ఉత్తర మంచి నిలా దివిజన్ సైన్యాన్ని తిప్పించి కాపాడ ఉంచాలని రష్యా తలపెట్టినట్లు [illegible] యుద్ధ యుద్ధాలతో అమర్చ [illegible] చెప్పారు.

సర్వా సంస్థ సైన్యాధికారి మార్షల్ గ్రెచ్కో, ఆయన తూర్పుప్రాంతపు సమస్యలు పరిష్కరించేందుకు తూర్పు సర్వ సైన్యాధికారి మార్షల్ ఎల్.బ్రెజ్‌నేవ్ పర్యటనకు [illegible] ఇటీవల సరిహద్దు ప్రాంతాలకు రష్యన్ సైనికులు ఎక్కువగా వెళ్లారు.

సోవియట్ సామాజిక [illegible] పోలండ్ దినా మూడవ [illegible] చైనాను రష్యా వాయుసేనలు పెంచుతున్నట్లు కూడా వినబడుతున్నట్లు తెలుస్తున్నది.

చైనా కూడా ఇప్పటికే అణుబాంబు గల [illegible] మాదిరి ప్రాంతంలో [illegible] సంపాదించి [illegible] నిల్వలు సంపాదించుకోగలదు. (వార్త)

అరాక్‌లో సైనిక తిరుగుబాటు

యత్న వైఫల్యం

కైరో, జూన్ 30. [illegible] అల్జీరియాలో యూనాటి [illegible] జరిగిన సైనిక తిరుగుబాటు [illegible] పైనట్టు ఇరాక్ ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది.

ఎన్నికలకు 3 నెలలు ముందు మంత్రివర్గం రాజీనామా

శాసన సభలో శ్రీ లచ్చన్న సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 30 : రాబోయే ఎన్నికలలో అన్ని పక్షాలవారి ఉపయోగానికి అనువు, న్యాయమైన ఎన్నికలు జరిగేటట్లు చూడడానికి ప్రస్తుత మంత్రి వర్గం నిష్పక్షపాతం కనీసం మూడు నెలలు పూర్వం రాజీనామా యివ్వాలని నేను రాష్ట్ర తాత్కాలిక సభలో సభాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న సూచించారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై అయిదురోజుల నేను జరిగిన చర్చలో పాల్గొంటూ, ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వాగ్దానాలు చేసి, ఆ తర్వాత వాటిని నెరవేరేలా విధానాన్ని మార్చుకోవడం అవసరమని శ్రీ లచ్చన్న అన్నారు.

ఉప సభాపతి శ్రీ దామోదరనాయుడు అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీ లచ్చన్న తమ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ అగ్నిబాధితులు గట్టి ఇళ్ళు నిర్మించుకొనడానికి అవసరమైన సహాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఏజెంట్లు కావలెను

మీ ముద్రణ 1967వ సంవత్సరము క్యాలెండర్లను అర్డర్లు బుకు చేయుటకు అనువగు ఏజెంట్లను కావలెను. మంచి కమీషను. నరిక్రొత్త డిజైనులు. వివరములకు:
Sri VenkateswaraArtCalendars, Main Road, Chirala (A. P.)

కావలెను

యున్. వి. జి. హైస్కూలు, పూరుటేరు, ప. గో. జిల్లాలో గుమస్తాపెంటువారు నిర్మించిన విద్య వేతనముపై పనిచేయుటకు 2వ గ్రేడు తెలుగు పండితులు కావలయును. కరస్పాండెంటుగార్కి వెంటనే దరఖాస్తు చేయగా కాపీ ఏలూరు డి. ఇ. ఓ. గార్కి పంపవలయును.
మాడిళ్ళ సత్యనారాయణ, హెడ్మాస్టరు.

క్రొయినింగ్

నాలుకు రు.120 నుండి రు. 220 జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను, P.U.C; H.S.C; S.S.L.C. and Matric Passed or failed (Boys&Girls)కు శిక్షణ యిచ్చుదుము. రు. 1 ఎం.బి. పంపి ప్రాస్పెక్టస్‌కు అప్లికేషన్ ఫారము అడ్రసునకు పంపబడును.
Principal, B.T.& T.T. College, Brodipet, Guntur-2. Regd. ByGovt.)

హోమియోపతి

తెలుగులోకూడ హోమియోపతి వైద్యముపై పోస్టల్ ట్యూషన్‌ను ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి'B' రిజిస్ట్రేషన్‌నుసంపాదించ సందేహ్యలగుటకును ఇది మిక్కిలి ఉపయోగమైనది. వివరములగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోవత్స్
6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

నజీరియా ట్రేడ్స్
ప్రైవేట్ లి., నెల్లూరు

తమ పనివారలు ముందు ఎరుక పరచకుండా పట్టివిరుద్ధముగానమ్మెచేయుట వలన తమ జన్సు పర్వేసులను పూర్తిగా విలువుదలచేయవలసివచ్చినందున వ్రయోజీకులకుకలిగిన అసౌకర్యములకు మిక్కిలి చింతింపుచున్నామని ప్రకటిస్తున్నారు.

నెల్లూరు మూలాపేట,
శ్రీ వేణుగోపాలస్వామివారి
భూములు కౌలుకు
బహిరంగ వేలం

తేది 30—6—66 అంధ్రపత్రికలో పై పేర్కొనబడిన భూములు పెద్దూలు నెల్లూరు జిల్లా నం. 709. సర్వే నం. 66/1లోని 3ర్లు 0—50 సెంట్లు భూగానేభూమి అని గమనింపగోరడమైనది.
శ్రీ వేణుగోపాలస్వామివారి ధర్మకర్తలు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంవద్ద నేవలనేవర్క్‌షాప్ రెండు దశ పాంటేకిక భవనములకు ఉక్కు పళ్ళెము సర్దుటకుగాను ఎం.ఇ.ఎస్. పి. డబ్ల్యు.డి.,సి.పి.డబ్ల్యు.డి.&రైల్వేలకుచెందిన తగిన కంట్రాక్టర్లనుండి 8—7—66లోగా గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నంవారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. దీని అంచనా విలువ మొత్తము రు1.26 లక్షలు. గతరెండేండ్ల లోపు గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం వారివద్ద పనిచేయుచు కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతోపాటు తమతమ డిపార్టుమెంటులలో నమోదుకాబడిన ఉత్తరముల నకలు ప్రతులను, ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, ఆర్థికస్థోమత, గత రెండేండ్లలోనూ నిర్వహించిన పనుల వివరములు, వారు పనిచేసిన పై అధికారులహోదావారిచిరునామా వగైరాలు దాఖలుచేయవలెను.
గారిసన ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు & భవనములశాఖ
చిట్ టెండరు నోటీసు

నెం. 5/66—67 తేది 18—6—1966

ఈ క్రింది విభాగము నవరించుచున్నకాలము పాడిగింపబడినది.
పని వివరము : కైకలూరు. ఏలూరు రోడ్డు పైలు 4/1—3 లోవిపడ్డ గాడిపై వంతెన నిర్మాణము.
I. టెండరు షెడ్యూళ్ళు రి. 28.7.66 సాయంత్రం 3 గం. 30 ని. వరకూ తీసుకొనబడును. అదేరోజున సాయంత్రం 3 గంటల. 40. లకు టెండర్లు తెరువబడును.
II. టెండరు షెడ్యూళ్ళ రి. 22.7.66 వరకు కార్యాలయము పనిచేయు దినములలో అభ్యసించును. దీని అంచనా విలువ రు1.26 లక్షలు. గతరెండేండ్ల లోపు గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం వారివద్ద పనిచేయుచు కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతోపాటు తమతమ డిపార్టుమెంటులలో నమోదుకాబడిన ఉత్తరముల నకలు ప్రతులను, ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, ఆర్థికస్థోమత, గత రెండేండ్లలోనూ నిర్వహించిన పనుల వివరములు, వారు పనిచేసిన పై అధికారులహోదావారిచిరునామా వగైరాలు దాఖలుచేయవలెను.
గారిసన ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు & భవనములశాఖ
చిట్ టెండరు నోటీసు

నెం. 5/66—67 తేది 18—6—1966

ఈ క్రింది విభాగము నవరించుచున్నకాలము పాడిగింపబడినది.
పని వివరము : కైకలూరు. ఏలూరు రోడ్డు పైలు 4/1—3 లోవిపడ్డ గాడిపై వంతెన నిర్మాణము.
I. టెండరు షెడ్యూళ్ళు రి. 28.7.66 సాయంత్రం 3 గం. 30 ని. వరకూ తీసుకొనబడును. అదేరోజున సాయంత్రం 3 గంట. 40. లకు టెండర్లు తెరువబడును.
II. టెండరు షెడ్యూళ్ళ రి. 22.7.66 వరకు కార్యాలయము పనిచేయు దినములలో అభ్యసించును. దీని అంచనా విలువ రు1.26 లక్షలు. గతరెండేండ్ల లోపు గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం వారివద్ద పనిచేయుచు కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతోపాటు తమతమ డిపార్టుమెంటులలో నమోదుకాబడిన ఉత్తరముల నకలు ప్రతులను, ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, ఆర్థికస్థోమత, గత రెండేండ్లలోనూ నిర్వహించిన పనుల వివరములు, వారు పనిచేసిన పై అధికారులహోదావారిచిరునామా వగైరాలు దాఖలుచేయవలెను.
గారిసన ఇంజనీర్.

టి. టి. దేవస్థానములు, తిరుపతి
ROC23328/Try/66/20-6-66
వెండి మరియు ఇతర వస్తువుల
వేలము నోటీసు

తిరుమల వెంకటేశ్వరస్వామివారి ఉండీలో పడిన వెండి లాటు ఒకటికి 10 కి.జి.ల వంతున సుమారు 170 (మాట డెబ్బయి) లాట్లున్నవి మరియు ఫౌంటెన్ కలములు, ఖాళీ మనిపర్సులు, కళ్లజోళ్ళు, చేతి గడియారములు వగైరాలవంటి వస్తువులున్నవి. జువెలర్స్ & డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్‌హాల్ నెం.11—12, తేయినాపేట్ స్ట్రీట్, సి.పి.టి. రోడ్డు, మద్రాసునందు 12—7—66 తేదినుండి బహిరంగ వేలంలో విక్రయించబడును. ఈ వేలములు ప్రతిదినము ఉ. 11.00 గంటలకు ప్రారంభించబడి సాయంత్రం 5 గంటలకు ముగించబడును. పాటలో పాల్గొనదలచినవారు రు. 500 (అయిదు వందల రూపాయలు మాత్రము) వేలములో పాల్గొనుటకు లక్షత పాడబడుటకై డిపాజిట్టు చేయవలెను. విజయమునొందిన పాటదారు మరియొక లాటు పాడదలచిన ఎడల మరల రు.500/— డిపాజిట్టు చేయవలెను. విజయమునొందిన పాటదారు తాను కొనిన ప్రతి లాటుయొక్క పూర్తి మొత్తమును తగిన అధికారికే పాట అమోదింపబడిన 24 గంటలలోగా చెల్లింపవలెను. నిర్ణయించిన కాలములోగా డబ్బు చెల్లించి తీసుకొనిపోని లాట్లను బాకీదారునియొక్క బాధ్యతపై మరల వేలంచేయబడును. అట్టి వేలములో ఏర్పడు నష్టమును వచ్చిన ఎడల ఆ నష్టమును బాకీదారునుండి రాబట్టి కొనబడును.
ఇతర వివరములకై వారు ఉన్న ఎడల టి.టి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.
తిరుపతి, 23-6-66 } (సం) కె ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సభలు-సమావేశాలు

ఆంధ్రా ఆల్.టి.సి. నేషనల్ వర్కర్సు యూనియన్ కృష్ణాజిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం జులై 1వ తేది శుక్రవారం బందరులోని యూనియన్ కార్యాలయంలో రాత్రి 8 గంటలకు శ్రీ వేదిన కృష్ణమూర్తి అధ్యక్షతన జరుగుతుంది. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వేదుల జగన్నాథరావు ఉపన్యసిస్తారని కృష్ణా డివిజను కార్యదర్శి శ్రీ ఎన్. ఏడుకొండలు తెలియజేస్తున్నారు.

• • •

ఆంధ్ర నాటక కళాపరిషత్ ఆధ్వర్యాన విజయవాడ నాటక విద్యాలయంలో నాటకకళలో శిక్షణతరగతులకు జులై 1వ పాయంత్రం 6—30 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. శ్రీ కొత్తపల్లి రాజగోపాలరావు ప్రారంభోత్సవం చేస్తారు.

సవరణ

జూన్ 28, 29 తేదీలలోని ఆంధ్రపత్రిక 2వ పేజీలో 'ఆటోమాటిక్' అమర్చిన క్రింద ఏటికొప్పాక కో—ఆపరేటివ్ లిమిటెడ్, కల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, వారి ప్రకటనలో కలిపి పైనలోని టెండరు డిపాజిట్టును 1000/— రూ. (వెయ్యి) అని సవరించుకొనవలయును.

ప్రకటన

తేది 1—7—66 నుంచి ఈ దిగువ పదవీ విరమణ చేసిన వారిని అంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మా స్టాల్స్ వెండర్లుగా నియమించబడినది.

పేరు	వూరు	జిల్లా
K. కేశవరావు	నిడదవోలు	పశ్చిమగోదావరి
శ్రీమతి M. ప్రభావతి		

(సంతకం) చెయ్యేరు తూర్పుగోదావరి
సర్కులేషన్ మేనేజరు, ఆంధ్రపత్రిక

పర్సులు పోయినవి

ఎం.డి.ఇ. 7699 నెంబరుగల పెట్రోలు ట్యాంకులారీగుంతకల్లు—మద్రాసు మార్గమున ప్రయాణము చేయుచుండగా దాని తాలూకు మద్రాసు, మైసూరు, ఆంధ్ర స్టేట్లు పర్మిట్ రిజిస్ట్రేషన్ పుస్తకము, లోలుపంలోపెట్టి ఉండగా పడిపోయినవి. వానిని ఈ క్రింది అడ్రసుకు పంపినను లేదా ఆ రిజిస్టరులోని అడ్రసుకు వెంటనే పంపినను తగినవిధంగా బహుమానమీయబడును. ఆర్.కె.దామోదరం, 467, పూనమల్లి హైరోడ్డు, మద్రాసు—10.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఫారెస్ట్ డిపార్టుమెంట్
శ్రీకాకుళం డివిజన్
జీలం నోటీసు

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనుకు చెందిన పార్వతీపురం, పాతపట్నం రేంజీలలో, సేకు ప్లాంటేషనులలో 1965—66సం. తిన్నింగు చేయుగా షెడ్యూలు దాఖలపర్చిన ఫలాయం తే. 8—7—1966 వి మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసులో శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసరు లేక వారికి నియమించబడినవారు బహిరంగముగా వేలము వేయుదురని ఇందు మూలముగా అందరికు తెలియజేయుడమైనది. ఇతర వివరములు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరువారితోగాని లేక వారి కార్యాలయంలోగాని పనిచేయుచుగాని లేక పోస్టుద్వారాగాని సంప్రదించవలసినదిగా కోరడమైనది.
శ్రీకాకుళం, తే. 11-6-66 } (సం) డి పి రోదరి, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు.

ఆకాశవాణి

శనివారం; జులై 2:

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 స్వరపల్లరి 7.15 సంగీత శకలం 7.30 వి. సమస్త: వీణ 7.45 సుగంధసంగీత్
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణవాణి 1.40 చిత్రవళి 2.00 సుగంధసంగీత్ 3.30 వాణావంధం.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.30 వ్యవసాయక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్యప్రకటనలు 7.30 రాష్ట్రవిశేషవేదిక 7.45 నాటక 8.00 ప్రసంగం 8.40 చిత్రగీతి 9.30 క్లారినెట్ 10.00 అ. భా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

హైదరాబాద్—బి
కడప (333.3 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు
(89.42 మీ)

ఉ. 6.00 ఎ ఎల 8.00 ఎ ఎల
మ. 12.30 ఎ ఎల 2.10 గానమధ 3.20 లలితసంగీతం 2.30 వయోలిన్ 2.30 ఎ ఎల.
సా. 5.30 ఎ ఎల 7.15 ఎ ఎల 8.20 గానమధ 9.30 ఎ ఎల 11.05 జనగణమన

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 స్వరపల్లరి 7.15 సంగీతశకలం 7.30 పాల వెల్లి 8.30 వాద్యబృందం.
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 వాద్యబృందం 6.30 పంటసీమలు 7.15 హైదరాబాద్‌వలె 7.30 రాష్ట్రవిశేషవేదిక 7.45 "పూటకూళ్లు" 8.00 కల్పలత 8.40 లలితసంగీతం 9.30 డి. పశువతి 10.00 అ. భా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సంగీత రూపకం 7.00 వీణ ,సయెలిన్ 7.30 శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 8.15 ఆర్. వేదవల్లి 9.15 చిత్రగానం 9.45 వాద్య సంగీతం 10.00 జి. వి. కృష్ణమూర్తి 10.30 సుధరగీతం.
మ. 12.00 ఎమ్. కచ్చేరి 12.30 కృతులు 1.00 ఎమ్. కచ్చేరి 1.40 వాద్య గోష్ఠి 2.10 రంగస్థల వేణువు 2.40 టి.కె స్వామినాథన్ 3.10 జయకృష్ణన్ 5.00, కె. గోపాలస్వామి వెట్టి 5.30 వేణువు 6.20 చిత్రగానం 8.45 కర్ణాటకం 7.00 ప్రసంగము 7.30 వ్యవసాయదారులకు 8.00 "మామనార్ పీడు" 9.15 సంస్కృత కార్యక్రమము 9.30 వయోలిన్ 10.00 అ. భా. సం. కార్యక్రమము 11.00 వాద్య గోష్ఠి 11.30 కదంబం 12.00 జనగణమన.

మద్రాస్—బి
(211.3 మీ)

ఉ. 6.00 ఎ ఎల 7.15 సంగీతమంజరి 7.30 ఎ ఎల.
మ. 11.55 ఎ ఎల 1.00 పాశ్చాత్య సంగీతం.
సా. 5.00 పాశ్చాత్యసంగీతం 6.05 ఎ ఎల 6..20 వాణిజ్యవార్తలు 6.40 జయ కృష్ణన్ 7.15 చిత్రగానం 7.30 గీతమాలిక 9.30 పాశ్చాత్యసంగీతం 11.05 జనగణమన.

త్రిభాషా సూత్రానికి సవరణ స్వచ్ఛందంగా హిందీ బోధన

—కొఠారీ సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 30:

హిందీ భాషాబోధన విషయంలో జీవవ్యాప్తంగా ఒక "స్వచ్ఛంది కార్యక్రమం" అమలు చేయాలనీ, హిందీ నేర్చుకోనటానికి యిష్టపడని వర్గాలపై ఎట్టి ఒత్తిడి ఉండరాదనీ, కొఠారీ సంఘం సిఫార్సు చేసిందని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా నిన్న యిర్కడి అన్నారు.

త్రిభాషా సూత్రానికి కొఠారీ సంఘం ఒక సవరణ సూచించింది. ఈ సవరణ ప్రకారం (1) మాతృ భాష లేక ప్రాంతీయ భాష (2) జాతీయ భాష లేక అనుబంధ అధికార భాష(ఇంగ్లీషుగాని, హిందీగాని),(3) పై రెండు తరగతులకు చెందని, బోధన భాషకాని మరొక ఆధునిక భారతీయ భాషగాని, ఐరోపా భాషగాని బోధించవలసి ఉంటుంది.

భాష విషయంలో చేసిన సిఫార్సులన్నీ కొన్ని రాజకీయ పరిణామాలు సంభవించినప్పుడు ఎనీ, విద్యావిషయకంగా ఈ సిఫార్సులు ఎలా పనిచేస్తవో, ఎలాంటి రాజకీయ పరిణామాలు సంభవిస్తవో ముందర్లనవాటిని త్రివంగా పరిశీలించిన పిదపనే ఆ సిఫార్సులను అమలు చేసే విషయమై నిర్ణయించాలని శ్రీ చాగ్లా చెప్పారు.

12 సంవత్సరాలపాటు స్కూలు విద్య, మూడు సంవత్సరాల మెట్రిక్ డిగ్రీ కోర్సు ఆ తర్వాత రెండునాగని, మూడునాగని సంవత్సరాల పాటు రెండవ డిగ్రీకోర్సు ఉండే ఒక సమగ్ర విద్యా స్వరూపాన్ని సంఘం సిఫార్సుచేసింది.

స్కూలు విద్యలో విజ్ఞానశాస్త్రం, గణిత శాస్త్రానికు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనికూడా సంఘం సిఫార్సుచేసింది.

విశ్వవిద్యాలయం దశలో, అది సంవత్సరాల కాలంలో ప్రాంతీయ భాషలో బోధనకై మార్పు జరగాలని సంఘం సిఫార్సుచేసింది. అఖిలభారత స్థాయిలోనూ అన్ని పెద్ద విశ్వవిద్యాలయాలలోనూ ఆంగ్లము బోధనాభాషగా ఉండాలి.

విజ్ఞాన, సాంకేతికశాస్త్రాలలోనూ అన్ని కోర్సులకు పార్ట్ టైమ్ విద్యాబోధన కరస్పాండెన్స్ కోర్సులు విస్తృతం కావాలని సంఘం కోరింది. 1986 నాటికి ఉన్నత విద్యలో పోలవారిలో మూడవ వంతు మందికి కరస్పాండెన్స్ కోర్సుద్వారాను, సాయంత్రపు కళాశాలలద్వారాను విద్య లభించగలియుటకు సాధ్య పడుతుందని సంఘం భావిస్తున్నది.

ఉపాధ్యాయుల జీతాలు

ఉపాధ్యాయుల జీతాలు, ప్రతిపత్తి విషయములో సంఘం చేసిన సిఫార్సులను ఉపాధ్యాయులు తమ 'మాగ్నాకార్టా'గా భావిస్తారు. ఆ సిఫార్సులను అమలుజేయగలమని మాత్రమే తాము ఆశిస్తున్నామని శ్రీ చాగ్లా అన్నారు.

శిక్షణపొందిన ఉపాధ్యాయునికి నెలకు కనీస వేతనం 150 రూపాయలు ఉండాలని 20 సంవత్సరాల కాలంలో గరిష్ట వేతనం 250 రూపాయలకు పెరగాలని సంఘం సిఫార్సుచేసింది. ఇందులో పదిహేను శాతం మందికి సెలెక్ట్ గ్రేడు ఉపాధ్యాయులుగా 150 నుంచి 300 రూపాయల జీతం అభిస్తుంది.

ఉపాధ్యాయ శిక్షణపొందిన పట్టభద్రులకు కనీస వేతనము 220 రూపాయలుగాను, 20 సంవత్సరాల కాలంలో 400 రూపాయలు గరిష్ట వేతనంగాను ఉండాలని సంఘం సిఫార్సుచేసింది. ఈ పద్ధతిలో సెలెక్షన్ గ్రేడు వారికి 400 నుంచి 500 వరకు జీతం వస్తుంది.

పట్టు గ్రాడ్యుయేట్ అర్హతలు ఉండి సెకెండరీ స్కూళ్లలో పనిచేసేఉపాధ్యాయులకు రింగారవీ అయిన అన్నారు.

తుంగభద్ర ఎగువకాలవ మొదటిదశవర్మాణంపూర్తయిందనీ, బళ్లారిలో రాబోవు లక్ష్య ఎకరాలకు నీరు విడుదల చేయడం జరుగుతుందనీ, ఆర్థికమంత్రి ప్రకటించారు. విశాఖలో "డ్రైడాక్"కు విద్యుత్ సరఫరాకొరకు రాష్ట్రప్రభుత్వం రు. 6 కోట్ల 44 లక్షలు మంజూరు చేసినట్లు అయిన వెల్లడించారు.

ఆర్థికమంత్రి సమాధానానికి పూర్వం కమ్యూనిస్టుపక్షము శ్రీ బి. పద్మనాభన్, చర్చకు ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వకపోవటం ఆక్షేపణీయమని తెలియజేశారు. "ముఖ్యమంత్రి చర్చకు సమాధానమివ్వడం సంప్రదాయం. మరి ఇప్పుడు మంత్రివర్గంలో ఏమైనా మార్పులు వచ్చాయా ? లేక శాసన మండలిని చప్పుమాపు చూస్తున్నారా ?" అని ఆ పక్షపు ప్రశ్నించారు.

ఆర్థికమంత్రి: ముఖ్యమంత్రి పక్షాన నేను చర్చకు సమాధానమివ్వబోవుచు. అంతేగాని సభను అగౌరవపరిచే నివారేలేదు

సభాధ్యక్షుడు శ్రీ జి. ప్రమ్మయ్య: ఆర్థిక మంత్రి పరిస్థితులలోని ఇంకొకటి తమవన్నాపై సమాధానం ఇవ్వనని అనుకుంటారు. ముఖ్యమంత్రి వేరే ఇతర కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారేమో ?

ఆర్థికమంత్రి: అవును. అంతేనండి.

శ్రీ కూర్మయ్యగారి: ముఖ్యమంత్రికి వేరేపనులుంటే, చర్చకు సమాధానాన్ని రేపటికి వాయిదా వేయండి.

ఈ తరుణంలో సభాధ్యక్షులు, ఆర్థిక మంత్రిని చర్చకు సమాధానమివ్వమని కోరారు. సభ జులై 8 వ తేదీ సాయంత్రం వాయిదా పడినది.

చెన్నారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పైన ఉద్రేకం, ఆవేదన ఉన్నవని అయన అన్నారు. దేశ వాసులన ప్రజాపక్షి చిన్నదిగా ఉండాలని చాలామంది అభిప్రాయపడుతున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారనీ, ప్రజాపక్షి పెద్దదిగా ఉంటే సమగ్రమైన ఉక్కుకర్మాగారం విశాఖలో నెలకొల్పబడుతుందని అయన అన్నారు.

ప్రస్తుతం ఉక్కుకర్మాగారాన్ని ఎప్పుడు పేర్పరంగా స్థాపించాలన్నదాన్నిగూర్చి కేంద్రం ఆలోచిస్తున్నదని మాత్రమే ప్రధానమంత్రి చెప్పినట్లు అయిన వివరించారు.

చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు స్థానిక సమస్యలపై మాత్రమే మాట్లాడారనీ, అయిన అన్నారు.

రాష్ట్రంలో క్యాడరిస్థితులను ప్రస్తావించి, కరువు బక్కి లాయల్టీలలోనూ రాష్ట్రంలోని ఇతరప్రాంతాలలో కూడా ఉన్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

శాశ్వత క్యాడరువారుచార్జులను గూర్చి చర్చించేందుకు సాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తిరువతిలో జరిపిన సమావేశంగూర్చి వివరిస్తూ, ఇది "రాజకీయ ఉద్దేశాలకొరకు పనిసభ అవి" ప్రతిపక్షాలవారు చేసిన విమర్శను అయిన పూర్తిగా ఖండించారు. ఈ సభయొక్క ప్రభావం ముందు ముందు తప్పకుండా అందరికీ విదితం కాగలదని అయిన అన్నారు.

శాశ్వత క్యాడరువారుచార్జులు చేయవలసిన రాష్ట్రప్రభుత్వం ప్రభావ ఉద్దేశమని విమర్శిస్తూ, ఇందుకుసంబంధం 12 పైకిచ్చి పథకాలను చేపట్టడం జరిగిందనీ, రెండువార కోట్ల రూపాయలు ఈ పథకాలపై వ్యయం పరిపడుట్లు ఆర్థికమంత్రి పేర్కొన్నారు. శాశ్వత క్యాడరువారు జాతీయసమస్య అని ప్రధానమంత్రి మాత్రప్రాయంగా అంగీకరించారనీ అయిన అన్నారు.

తుంగభద్ర ఎగువకాలవ మొదటిదశవర్మాణంపూర్తయిందనీ, బళ్లారిలో రాబోవు లక్ష్య ఎకరాలకు నీరు విడుదల చేయడం జరుగుతుందనీ, ఆర్థికమంత్రి ప్రకటించారు. విశాఖలో "డ్రైడాక్"కు విద్యుత్ సరఫరాకొరకు రాష్ట్రప్రభుత్వం రు. 6 కోట్ల 44 లక్షలు మంజూరు చేసినట్లు అయిన వెల్లడించారు.

ఆర్థికమంత్రి సమాధానానికి పూర్వం కమ్యూనిస్టుపక్షము శ్రీ బి. పద్మనాభన్, చర్చకు ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వకపోవటం ఆక్షేపణీయమని తెలియజేశారు. "ముఖ్యమంత్రి చర్చకు సమాధానమివ్వడం సంప్రదాయం. మరి ఇప్పుడు మంత్రివర్గంలో ఏమైనా మార్పులు వచ్చాయా ? లేక శాసన మండలిని చప్పుమాపు చూస్తున్నారా ?" అని ఆ పక్షపు ప్రశ్నించారు.

ఆర్థికమంత్రి: ముఖ్యమంత్రి పక్షాన నేను చర్చకు సమాధానమివ్వబోవుచు. అంతేగాని సభను అగౌరవపరిచే నివారేలేదు

సభాధ్యక్షుడు శ్రీ జి. ప్రమ్మయ్య: ఆర్థిక మంత్రి పరిస్థితులలోని ఇంకొకటి తమవన్నాపై సమాధానం ఇవ్వనని అనుకుంటారు. ముఖ్యమంత్రి వేరే ఇతర కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారేమో ?

ఆర్థికమంత్రి: అవును. అంతేనండి.

శ్రీ కూర్మయ్యగారి: ముఖ్యమంత్రికి వేరేపనులుంటే, చర్చకు సమాధానాన్ని రేపటికి వాయిదా వేయండి.

ఈ తరుణంలో సభాధ్యక్షులు, ఆర్థిక మంత్రిని చర్చకు సమాధానమివ్వమని కోరారు. సభ జులై 8 వ తేదీ సాయంత్రం వాయిదా పడినది.

శాసనమండలికి నామినేటెడ్ సభ్యులు

శాసనసభలో ప్రస్తావన

హైదరాబాద్, జూన్ 30 : శాసన మండలికి నలుగురు సభ్యులను గవర్నర్ నామినేట్ చేసినట్టు పత్రికలలో వచ్చిన వార్తలు గురించి నేడు శాసనసభలో ప్రస్తావన జరిగింది.

శ్రీ పంకా సత్యనారాయణ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, మండలికి నామినేట్ చేసిన వ్యక్తులపేర్లను ముఖ్యమంత్రి ముందుగా పత్రికలకు వెల్లడించడానికి బదులు శాసన సభలో ప్రకటించి వుండవలసిం దన్నారు.

ముఖ్యమంత్రి : ఈ ప్రశ్నను మండలిలో వినిపిస్తున్నట్లే కొంత లక్ష్యం పుట్టింది. నా సలహాపై గవర్నర్ నలుగురు సభ్యులను నామినేట్ చేశారు. రాజ్యాంగ సంబంధమైన ఏర్పాటుకింద నే నామినేషన్లు జరిగాయి.'

మండలికి నామినేట్ చేయబడవారికి ఏ యే అర్హతలు వుండాలని సభ్యులు ముఖ్యమంత్రిని అడిగారు.

సభాపతి : తమలో కొంతమంది అర్హతను నిరూపించుకొనేందుకు ప్రయత్నించడంకోసం ప్రతిపక్షాలవారు ఆ అర్హతలుగురించి అడుగుతున్నారు.

ముఖ్యమంత్రి : సాహిత్యంలోను, సమాజంలోను, సాంఘిక సంక్షేమరంగంలోను, కళలలోను, ప్రజాసేవలోను పేరుపొందిన వ్యక్తులను సాధారణంగా మండలికి నామినేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి—ముఖ్యమంత్రి కూడా మంచినటులే.

ముఖ్యమంత్రి : మాన్యులందరూ సటులే నని పేక్షిస్తున్నారు అన్నారు. ఈ విషయంలో శ్రీ నాగిరెడ్డిని మినహాయించవలసినదేలేదు.

"శ్రీ ఎన్. శంభుప్రసాద్, శ్రీ తజాల్ ఉద్దిన్, శ్రీ వసల సూర్యచంద్రరావు, శ్రీమతి శ్యామలాదేవిగార్లను గవర్నర్ నామినేట్ చేశారు.

"శ్రీ శంభుప్రసాద్ "ఆంధ్రపత్రిక" సంపాదకులు, మంచి సాహిత్యవేత్త. శ్రీ అజాముద్దిన్ న్యాయవాది, పెద్ద సాహిత్యసంస్థలతో సంబంధం వున్నారు. శ్రీమతి శ్యామలాదేవి ప్రముఖ సంఘసేవకురాలు, శ్రీ వసల సూర్యచంద్రరావు మంచి నటులు."

కిష్టస్థితి నివారణకు సమైక్యత క్రమశిక్షణ

తిరువేంద్రం సభలో ప్రధాని విజ్ఞప్తి

తిరువేంద్రం, జూన్ 30:

స్వాతంత్ర్య సమరకాలంలో వలెనే యిప్పుడుకూడా ప్రజలు క్రమశిక్షణతోను, సమైక్యతతోను మెలిగి తేతప్ప దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదిస్తేనగాని రాజకీయ స్వాతంత్ర్యం పూర్తిగా పొందినట్టు కాజాలదని త్రివేంద్రం నగరపాలక సంస్థ వారు సమర్పించిన సన్మానానికి సమాధానం చెబుతూ ప్రధాని అన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్యం,రాజకీయ స్వాతంత్ర్యం ఒకదానితో మరొకటి ముడివడి ఉన్నాయనీ ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోజాలమనీ ప్రధాని చెప్పారన్నారు.

పదిలక్షల రూపాయల ఖర్చులో నిర్మించిన కార్పొరేషన్ భవనాలనుకూడా శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవం చేశారు.

ప్రత్యేకంగా సుందరంగా నిర్మింపబడిన పందిరిలో ఈ ఉత్సవం జరిగింది. ఉత్సవానికి గవర్నర్ భగవాన్ సహాయ్, కేంద్ర సహాయ మంత్రులు శ్రీ థామస్, శ్రీ గోవింద మీనన్ హాజరయ్యారు.

శ్రీమతి గాంధీ కార్పొరేషన్ భవనానికి లాగానే అమెకు తెల్లటి పీఠం, ధరించిన కేరళ యువతులు హారతులతో సాంప్రదాయపద్ధతిగా స్వాగతం ఇచ్చారు.

మేయరు శ్రీ సుబాయకమహదేవన్ ప్రధానికి దంతపు పెట్టెలో ఉంచిన సన్మానపత్రం సమర్పించారు.

స్థానిక సమస్యలు ఉన్నప్పటికీ కేరళ ప్రజలు గొప్పగా ఉన్న త్రివేంద్రం నగరపాలక సంస్థ ఎంత క్లిష్టంగా ఉన్నా పరిష్కరించుకోవలసి వచ్చినదనీ అన్నారు.

ప్రజలు జీవనప్రమాణం పెంచి వారికి చక్కటి ఆవాసాలు కల్పించటమే ప్రజల ముఖ్య సమస్య. అన్నిటి స్వాతంత్ర్యం సాధించటమే ఇప్పుడు అన్నలుచేస్తున్న ముఖ్యం అని శ్రీమతి గాంధీ అన్నారు.

విమానాశ్రయంలో ఘనస్వాగతం

త్రివేంద్రం, జూన్ 30 : ప్రధాని హోదాలో శ్రీమతి ఇందిరాగాంధీ తొలిసారి నేడు యిక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయంలో పదివేలమంది ఘనస్వాగతం ఇచ్చారు.

ప్రత్యేక

గంటల పంచాంగం

శ్రీ విరోధినామ సం. ఆషాఢ శు: చతుర్దశి 1966 సం. జూలై 1 శుక్రవారం ఉ.క్ష. చతుర్దశి : రా. 12.38, పగ్ధ్మ : సా. 4.59, పర్వ్యం: రా. 1.19 మొదలు 2.59 వరకు.

1966 సం. జూలై 2 శనివారం ఉ. క్షాళ్పిన : రా. 1.06, మూల : సా. 6.01, పర్వ్యం : రా. 4.21 మొదలు 6.01 వరకు మ. 4.12 మొదలు.

ఆంధ్రపత్రిక

ఉరులేయని యొవరించిన
కొరవ తుప్రియము ఉన మనంబువకగు దా
కొలుకు పని సేయకునికి
కిలాలు ఆము పరమ ధర్మపథములెల్లన్.
(సుమతీభారతము)

శ్రీ విశ్వావసునామ సం. ఆషాఢ శు॥ చతుర్దశి శుక్రవారం

వియత్నాం యుద్ధం

—:o:—

వియత్నాంలో అమెరికా సాగిస్తున్న యుద్ధం యిప్పుడు తీవ్ర స్థాయికి వచ్చింది. అమెరికా విమానాలు హానోయ్, హైఫాంగ్ దగ్గర ఉన్న నూనె గిడ్డంగులమీద దాడి చేశాయి. ఈ దాడులను ఎందుకు జరుపవలసి వచ్చింది అమెరికా రక్షణ మంత్రి శ్రీ మెక్‌నమారా వివరించారు. దక్షిణ వియత్నాంలోని యుద్ధ సామగ్రులనేమి, గెరిల్లాలనేమి పంపడంలో ఈ నూనె గిడ్డంగులు అధికంగా పనికి వస్తూ వున్నందువల్ల, తాము ఇప్పుడు ఈ పని చేయవలసి వచ్చింది అని ఆయన వివరించారు.

మరి కొందరు అమెరికాలో అంతరంగిక పరిస్థితులమూలంగా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఈ పనులకు ఉత్తర్వు చేశారని అంటున్నారు. ఇప్పుడు దాడులు జరిగాయి గనుక అవి అయిన కారణాలను గురించి తర్జనభర్జనలుపడి లాభం లేదు. యుద్ధం అంటూ జరుగుతున్నప్పుడు ఏ దాడి గాని జరగకుండా ఉండదు. అయితే హానోయ్, హైఫాంగ్ లమీద దాడి—అది నూనె గిడ్డంగులమీద మాత్రమే జరిగినా— తీవ్రమైన విషయం. లండన్, మాస్కో, న్యూఢిల్లీ మొదలైన ఆయా దేశాల రాజధానులలో ఈ దాడులు విమర్శకు గురి అవుతున్నాయి. ఇందుకు కారణం ఉంది. ఈ దాడులు మూలంగా ఈ యుద్ధం విస్తరిస్తుందేమో అని వీరంతా భయపడుతున్నారు. చైనా చేసిన హెచ్చరిక మాత్రం ఆ దేశం ఏమో చేయగలిగేట్లు ఉన్నా, కొంత మంది పరిశీలకులు ఆ హెచ్చరికలను ప్రస్తుతం పాటించవ అవసరం లేదంటున్నారు. పెద్ద ఎత్తు దాడులు జరిగితే తప్ప చైనా ఇప్పుడు ఈ యుద్ధంలో తల దూర్చక పోవచ్చు అన్నది వీరి సిద్ధాంతం. నిజం కావచ్చు. ఎందుచేతనంటే ప్రత్యక్ష యుద్ధం వలన కన్నా, పరోక్ష యుద్ధంతో తన ప్రయోజనాలను తీర్చుకోవాలని చైనా పెట్టుకున్నది. అందుచేతనే వియత్నాంలో సాగుతున్న యుద్ధం జటిలము, క్లిష్టము అయిపోతున్నది.

ఇప్పుడు యుద్ధం చేస్తున్నవారు, యుద్ధాన్ని నిరసిస్తున్నవారు కూడా వియత్నాంలో శాంతినే కోరుతున్నారు అయితే ఆ శాంతి ఎందుకు సాధ్యము కావడం లేదు? నిమిత్త కార్యదర్శి, పోప్, తటస్థ రాజ్యాల వారు, అంతాకూడా ఈ శాంతి సాధనకు యోగ్యతరాలైన సూచనలు, ప్రతిపాదనలు చేశారు. చైనాగాని, ఉత్తర వియత్నాంగాని ఈ సూచనలలో దేనినీ ఆమోదించలేదు. పైగా ఈ సూచనలు చేసిన కొందరిని గురించి అవమానకరంగాకూడా మాట్లాడడం జరుగుతోంది. ఇప్పుడు వియత్నాంలో ఇంకా యుద్ధం కొనసాగుతున్నదంటే అందుకు చైనా, ఉత్తర వియత్నాంలనే కారణాలుగా పేర్కొనవలసి ఉంటుంది.

వియత్నాంలో ఒక్క అమెరికాయే అమానుష కృత్యాలు చేసి, అవతలివారు చేయడం లేదని కాదు. అవతలివారు, అసగా కమ్యూనిస్టులు ఆ అకృత్యాలు చేస్తున్నారు. యుద్ధమే అమానుషమైనది. అందులో ఇటువంటి పరోక్ష యుద్ధం మరీ అమానుషమైనది. అందుచేతనే వియత్నాంలో శాంతి కోసం ఇంతమందీ, ఇన్ని రాజ్యాలు ప్రయత్నం చేస్తున్నాయి. చైనా, ఉత్తర వియత్నాంలు గనుక, గౌరవ ప్రదమైన శాంతి స్థాపనకు ఆమోదిస్తే, ఈ యుద్ధం ఆ మరుక్షణంలో ఆగిపోతుంది. అది ఆగడం లేదంటే చైనాకు వియత్నాంలో యుద్ధం ఆగడం ఇష్టం లేదని మాత్రమే అని అర్థం. ఈ యుద్ధానికి, ఆగ్నేయ ఆసియాపై ఆధిపత్యం కోసం చైనా చేస్తున్న ప్రయత్నాలకు సన్నిహిత సంబంధం ఉంది. ఈ విషయాన్ని గ్రహించినవాడు కాని, ఈయుద్ధంయొక్క అసలు లక్షణం అర్థం కాదు. చైనా విస్తరణను అరికట్టడమా లేక యుద్ధేచ్ఛగా సాగనియ్యడమా? ఇది ఇప్పటిసమస్య. ప్రపంచంలో రష్యాతోసహా అన్ని రాజ్యాలు చైనా విస్తరణకు "అటకట్టు"నే కోరుతున్నాయి. అది ఎట్లా సాధ్యం? దక్షిణ వియత్నాంను చైనా చేతుల్లో, ఉత్తరవియత్నాం చేతుల్లో పడనిస్తే ఇది సాధ్యం కాదు. ఆ ప్రాంతం ఆగ్నేయ ఆసియాకు సింహద్వారం వంటిది. చైనా పూర్వ చరిత్ర తెల్పినప్పుడు గాని ఇది ఇట్లా అని తెలియదు. ఇప్పుడు అమెరికా ఒక్కటే చైనాకు ప్రతిబంధకంగా ఉంది. అందుచేతనే అమెరికా ముందు తన సేనలను దక్షిణ వియత్నాం నుంచి ఉపసంహరించాలన్న ఈ షరతు చైనా చేతను, ఉత్తర వియత్నాం చేతను విధింపబడుతున్నది. రష్యా చైనాలు ఉత్తర వియత్నాంకు తమ మద్దతును ఉపసంహరిస్తే ఇటువంటి పని జరిగితే జరగవచ్చు. కాని అది జరగదు. ఇందువల్ల కూడా వియత్నాంలో శాంతి సాధ్యం కాకుండా ఉంది.

ఇప్పుడు వియత్నాంలో శాంతిస్థాపనకు గాను ఇన్ని విషయాలను మనస్సులో పెట్టుకొని ఆలోచించవలసియుంది. ఇప్పుడు అర్జంటు సాగుతున్న యుద్ధం కన్నా, చైనా విస్తరణ-ఆ విస్తరణనిరోధం ప్రధాన విషయం. ఇప్పుడు చైనాను అరికట్టకపోతే మరో ప్రపంచయుద్ధానికి ఇప్పటికే పునాది వేసినట్లు అవుతుంది. అందువల్ల వియత్నాంలో శాంతి సాధనకు నిమిత్తం ఎటువంటి ప్రయత్నం జరిగినా అది ఈ విస్తరణ నిరోధం ప్రధాన లక్ష్యంగా ఉన్నప్పుడే ప్రయోజనకరం, ప్రపంచానికి క్షేమకరం అవుతుంది. ప్రపంచంలో అన్ని రాజ్యాలు - తమ తమ స్వప్రయోజనాల దృష్ట్యా కాక ప్రపంచంయొక్క క్షేమం దృష్ట్యా ఇట్టి కృషికి నడుములు బిగించ వలసి వుంటుంది.

పాక్ కు రష్యా ఆయుధాలసరఫరా వార్త

—న్యూఢిల్లీ వర్గాల ఖండన

న్యూఢిల్లీ, జూన్ 29 :

రష్యా పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా చేయడానికి అంగీకరించినట్లు ఒక భారతీయ పత్రికలో వెలువడిన వార్తలు నిరాధారమైనవని మాస్కోలో భారత రాయబార కార్యాలయం యిక్కడి విదేశాంగ మంత్రిత్వ శాఖకు తెలియజేసింది.

న్యూఢిల్లీలోని అధికారవర్గాలు కూడా ఈ వార్తను నమ్మడంలేదు. అయితే లూ వార్త ప్రకటించిన పత్రిక మాస్కో విలేఖరి లూ విషయాన్ని పంపుతూ, పాకిస్తాన్ రష్యాలమధ్య ఒప్పందం మాస్కోలో జరిగినట్లు పేర్కొన్నారు.

సోవియట్‌రక్షణమంత్రి మార్షల్ మాలినోవస్కీ పాక్ విమాన దళాధికారి మార్షల్ మార్‌ఖాన్‌ల మధ్య జరిగిన సమావేశంలో పై ఒప్పందం కుదిరినట్లు ఆ విలేఖరి సమాచారం తెలుపుతున్నది.

ఈ విషయంలో నిజా నిజాలను భారత దేశం దవుత్య వర్గాలద్వారా తెలుసుకోవాలను కుంటున్నది.

ఇది ఇలా వుండగా పైన పేర్కొన్నలాంటి ఆయుధాల సరఫరాకు సంబంధించిన ఒప్పందం జరగలేదు అనుకోడానికి యెక్కువ అధారాలు వున్నాయి అని అభిజ్ఞ వర్గాల వారు అంటున్నారు.

ఇలా చేస్తే అదినుంచి భారత్—పాకిస్తాన్ సన్నిహిత సంబంధాలకై కృషి చేస్తూ వున్న రష్యా లక్ష్యమే దెబ్బ తింటుంది. పైగా తాష్కెంట్ ఒప్పందానికి భాష్యకారులైన రష్యాయే యిట్లా తత్‌భంగకరమైన కార్యాన్ని చేయజాలదు. పోతే భారత దేశం పాకిస్తాన్‌ను ముప్పుబాగలదు అనే అనుమానం రష్యాకులేదు.

పైగా పాకిస్తాన్ పదే పదే చైనా నుంచి తనకు యెట్టి భయమూ ప్రమాదమూ లేదని చెబుతూనే వున్నది. పైగా రష్యా కూడా పాకిస్తాన్‌కు ఎక్కువ ఆయుధాల సరఫరా చేస్తే భారత్‌కు ముప్పువాటిల్లగలదని భావించే దేశం. ఇవన్నీ ఆటుంచి సీటో, సెంటోకూటములలో సభ్యత్వంగల పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సరఫరకు తప్పని సరియైతే తప్ప అంగీకరించడం అసంభవం.

—:o:—

అమెరికాకు ఆస్ట్రేలియా మద్దతు

ప్రధాని హాల్ట్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 29 : దక్షిణ వియత్నాంలో అమెరికావైపున తాము పోరాడుతున్నామని, దీనికి కారణం ఇది తమపాక్కుగా భావిస్తున్నామని ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు నేడు చెప్పారు.

జాన్సన్‌కి ఇతర అమెరికన్ వాయకులతో చర్చలు జరిపేందుకు శ్రీ హోల్ట్ ఇక్కడకు వచ్చారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఆస్ట్రేలియా ప్రధానికి స్వాగతమిస్తూ, దక్షిణ వియత్నాంలో పోరాడుతున్న 4500 మంది ఆస్ట్రేలియన్ల ధైర్య సాహసాలను, త్యాగాన్ని ప్రశంసించారు.

అమెరికా చర్యకు రష్యా ఖండన

మాస్కో, జూన్ 29: హానోయ్—హైఫాంగ్ ప్రాంతంపై అమెరికా దాడులు జరపడం వియత్నాం ప్రజలపై దురాక్రమణ విస్తరణకు ప్రమాదకరమైన కొత్త చర్య అని రష్యా నేడు ఖండించింది.

అమెరికా కొత్త చర్య వియత్నాంలో అమెరికా దురాక్రమణకు స్వస్తి జరగాలని వాంఛించే అన్ని దేశాలకు సవాలు వంటిదని మాస్కో రేడియో పేర్కొన్నది. అంతర్జాతీయ ఉద్రిక్తతను మరింత విస్తరించేటటువంటి అమెరికా "బుద్ధి తక్కువ పని" ప్రపంచ ప్రజలందరికి "క్రోధాన్ని, అసహ్యాన్ని" కలిగించినదని ఈ రేడియో వివరించింది.

మెక్‌నమారా వివరణ

వాషింగ్టన్, జూన్ 29

దక్షిణ వియత్నాంకు ట్రక్కులు: మోటారు శకటాలమీద వస్తువులు అందక, జేస్తున్న ఉత్తరవియత్నాంను నిరోధించేందుకు గాను, ప్రతీకార చర్యగా హానోయ్—హైఫాంగ్ ప్రాంతంలోని మూడు డిపోలపై అమెరికా విమానాలు దాడి జరిపినవని అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మక్‌నమారా నేడు చెల్లడించారు.

నేటి దాడిలో ఒక అమెరికా విమానం మాత్రం కూలిపోయిందని, 17 కమ్యూనిస్ట్ మిగ్ విమానాలుధ్వంసం చేయబడినవని ఆయన పత్రికా గోష్ఠిలో చెప్పారు. మూడు డిపోలపై దెబ్బతియ్యాలని సైన్యాధిపతులు, తాను, విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ సిఫార్సుచేసిన మీదట అధ్యక్షుడు జాన్సన్ ఉత్తర వియత్నాంపై బాంబులు వేయాలన్న నిర్ణయం తీసుకున్నారని మక్‌నమారా తెలిపాడు. ఈ నిర్ణయం ఎప్పుడుతీసుకొన్నదీ తెలియచేయడానికి ఆయన నిరాకరించారు.

కృత్రిమహృదయాలు తయారీ

లాస్‌ఏంజిల్స్, జూన్ 30 :—

కృత్రిమ హృదయాలు విశేషంగా తయారు చేయడానికి నిన్న ఇక్కడ ఒక కాంట్రాక్టుపై సంతకాలు జరిగాయి.

గుండెజబ్బుపై పిరుబుడు డాక్టర్ మైఖేల్ డేబకే లూ కృత్రిమ హృదయాలను రూపొందించారు. ఆయన రెండు ఆపరేషన్‌లు చేసి, లోపభూయిష్టంగావున్నగుండెలకుమారుగాకృత్రిమ హృదయాలను పెట్టి, ఆ రోగులు మరికొంత కాలం జీవించేటట్లుచేశారు.

డాక్టర్ డేబకే పరిశోధన ప్రకారం గుండెకు సంబంధించిన 62 వంపులను ఏడాదిలోగా సరఫరా చేయడానికి స్టీరిం ఇన్‌స్ట్రుమెంట్స్ కంపెనీతో నేషనల్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ ఒప్పందం చేసికొంది.

దేశావసరాల ప్రాతిపదికపై ఉన్నత విద్య అభివృద్ధి

విద్యా సంఘం సిఫార్సు : విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ జోక్యం ఉండరాదని సూచన

న్యూఢిల్లీ, జూన్ 30 : ఉన్నత విద్యా పాకర్యాం విస్తరణ మూలంగా అంగబలం అవసరాలు, ఉద్యోగావకాశాలు ప్రాతిపదికపై జరగాలని విద్యా సంఘం సిఫార్సు చేసింది.

వ్యవసాయం, ఇంజనీరింగ్, వైద్యంవంటి కోర్సులలో, ముఖ్యంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ దశలో విద్యా పాకర్యాలను పెంచాలని విద్యా సంఘం సూచించింది.

ప్రధాన విశ్వవిద్యాలయాలలో, అభివృద్ధి చెందిన కేంద్రాలలోప ఎంపదగిన ఉపకార వేతనాలక జాతీయ పథకం రూపొందించాలని సంఘం సిఫారసు చేసింది.

బోధనా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు, అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించే వారికి మరింత ఆకర్షణీయమైన జీతాలు యివ్వడానికి వీలుగా విశ్వవిద్యాలయాల నిధాలా సంఘం విశ్వవిద్యాలయాలకు ఒక 'అవాంతర నిధి' లభింప జేయాలని సంఘం సూచించింది.

వచ్చే 5, 10 సంవత్సరాలలో ఆధునిక భారతీయ భాషలలోను, విద్యా విషయాలలోను 50 అధునాతన విద్యా కేంద్రాలను నెలకొల్పాలని సంఘం కోరింది.

కృషి ప్రమాణాలను బట్టి అనుబంధ కళాశాల వర్గీకరణ జరగాలని సంఘం పేర్కొన్నది. అద్వితీయ ప్రమాణాలను ప్రదర్శించిన అనుబంధ కళాశాలకు విద్యార్థులను చేర్చుకునేందుకు, అధ్యయన కోర్సులను విస్తరించేందుకు, పరీక్షలను నిర్వహించేందుకు 'స్వయం నిర్ణయాధికార ప్రతిపత్తి' నివ్వాలని సంఘం సూచించింది.

నాలుగవ ప్రణాళిక ఆశయాలకు దేశంలో ఉన్న 50 అత్యుత్తమ కళాశాలలను, వారు అంగీకరించినట్లయితే, స్వయం నిర్ణయాధికార వర్గంలో చేర్చాలని సంఘం సిఫార్సు చేసింది.

పరీక్షా సంస్కరణల విషయంలో అన్ని బోధనా విశ్వవిద్యాలయాలలోనూ, ముందుగా నిర్ణీతమైన పాఠ్య ప్రణాళికలను, బాహ్య పరీక్షలను తొలగించి వాటి స్థానే సంస్థలోపలే, ఉపాధ్యాయులు పరస్పరా పరీక్షలు నిర్వహించాలనీ, ఇది సాధ్యమైనంత త్వరలో జరగాలనీ సంఘం సూచించింది.

అనుబంధ కళాశాలలోను, విశ్వవిద్యాలయాలలో, బాహ్య పరీక్షల స్థానే అంతర్గత పరీక్షల పద్ధతి ప్రవేశ పెట్టాలని సంఘం సిఫార్సు చేసింది.

ఉన్నత విద్య విషయంలో ఇంగ్లీషు భాషకు అధిక ప్రాధాన్యం కలదనీ, ఉన్నత విద్యా బోధకులందరూ సాధ్యమైనంత పరకు రెండు భాషలు నేర్చినవారై ఉండాలని సంఘం సూచించింది. అన్ని ప్రధాన విశ్వవిద్యాలయాలలోను ఆంగ్లం బోధనా భాషగా ఉండాలని సంఘం సిఫార్సు చేసింది.

పోస్టు గ్రాడ్యుయేట్ విద్య, పరిశోధనల బాధ్యత దాదాపు అంతటినీ కేంద్ర ప్రభుత్వం భరించాలని సంఘం పేర్కొన్నది.

విశ్వవిద్యాలయాలకు లయా రాష్ట్ర ప్రభుత్వాలు వాలినంతగా ఆర్థిక వనరులు లభింప జేయాలని, ద్రవ్య వినియోగం నిబంధనలను సూక్ష్మీకరించాలని సంఘంసూచించింది.

విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవరాదని, నేరుగా ప్రజలకు లెక్కలు చెప్పవలసిన బాధ్యత ఉండరాదనీ సంఘం సిఫార్సు చేసింది.

పరిపాలనానుభవంగల ప్రముఖ విద్యావేత్తగాని, ప్రతిభా వంతుడైన విద్యాధికుడుగాని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా ఉండాలని సంఘం పేర్కొన్నది.

డాకార్, జూన్ 29 : 45 మంది వ్యక్తులు ప్రయాణిస్తున్న ఒక లారీ, ఇక్కడికి నమీపంలో ఒక చోట నేడు దారి తప్పి లోయలో పడిపోయిన కారణంగా, 22 మంది మరణించారు. 23 మంది గాయపడ్డారు.

